క్లుప్తంగా

కమర్షియల్ వెహికల్ డ్రైవర్ కోర్సుపై శిక్షణ

పులివెందుల రూరల్ : పట్టణంలోని వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ స్కిల్ ట్రెనింగ్ అకాడమి స్కిల్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు స్కిల్ కళాశాల ద్వారా ఈనెల 28 నుంచి కమర్షియల్ వెహికల్ డ్రైవర్ (జర్మనీలో హెవీ ట్రక్ డ్రైవర్‌గా పనిచేయుటకు) కోర్సుపై ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి నాగార్జున శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్ ఫెయిల్/పాస్ అయిన వారు మూడేళ్ల హెవీ మోటార్ వెహికల్ డ్రైవర్‌గా అనుభవం కలిగి ఉండి ఇంగ్లీషు చదవడం, రాయడం వచ్చినవారు అర్హులని పేర్కొన్నారు. వివరాలకు 9790957378, 6303328587 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

రేపు వైద్య నిపుణుల రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో (రేపు) ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రముఖ న్యూరో సర్జన్ క్రాంతి కుమార్ , కర్నూలు విశ్వభారతి ఆసుపత్రి నుండి ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు హితేష్‌రెడ్డి, ప్రముఖ షుగర్ స్పెషలిస్ట్ వై.జి. హర్షవర్ధన్‌రెడ్డి వైద్య పరీక్షలు చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

రేపు ఉచిత వైద్య శిబిరాలు

వేంపల్లె : పట్టణంలోని డాక్టర్ బాషా ఆసుపత్రిలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం, శ్రీచైతన్య ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచిత మధుమేహ ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, బి.చక్రపాణిరెడ్డి తెలిపారు. ఈ వైద్య శిబిరాలు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తారన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పులివెందుల రూరల్ : పట్టణంలోని 11కె.వి బెస్తవారిపల్లె ఫీడర్, 11కె.వి ఇండస్ట్రియల్ ఫీడర్ పరిధిలోని కడప రోడ్డు నుంచి గురుకుల పాఠశాల, మెడికల్ కళాశాల ప్రాంతాలలో కొత్తగా విద్యుత్‌లైన్ వేస్తున్న కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ మురళీకృష్ణ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

ఎన్ఎంయూల నిరసన

పులివెందుల రూరల్ : తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ఎన్ఎంయూ నాయకులు నిరసన తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపోలో ఎన్ఎంయూ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పీఎస్ఎన్ రావు, డిపో ప్రెసిడెంట్ ప్రభాకర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ చిన్న చిన్న కేసుల్లో ఉద్యోగులపై పెట్టి కక్ష సాధింపు చర్యలు మానుకోవాలన్నారు. గ్యారేజీలలలో ఖాళీలను, ప్రమోషన్ల ఖాళీలను భర్తీ చేసి పనిభారం తగ్గించాలన్నారు. కార్యదర్శి కేశవరెడ్డి, జాయింట్ సెక్రటరీ ఓబులేసు, బీఎస్‌రెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

రేపటి నుంచి వికసిత యాత్ర

లింగాల: లింగాల మండలంలో వివిధ శాఖల ద్వారా నిర్వహించిన అభివృద్ధి పనులను పరిశీలించేందుకు ఈనెల 24 నుంచి జనవరి 4వ తేదీవరకు కలెక్టర్ ఆదేశాల మేరకు వికసిత భారత్ సంకల్ప యాత్రలు నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ సురేంద్రనాథ్ తెలిపారు. ఈ యాత్రలలో మండలంలోని అన్ని శాఖల గ్రామ స్థాయి, మండలస్థాయి అధికారులు విధిగా తగిన నివేదికలతో హాజరు కావాలన్నారు.

ఈకేవైసీ తప్పనిసరి



ఈకేవైసీ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న నరసింహారెడ్డి

వీరపునాయునిపల్లె: రబీ సీజన్‌లో పంటలు సాగు చేసి పంటనమోదు చేయించుకొన్న ప్రతి రైతు ఈకేవైసీ చేయించుకోవాలని కమలాపురం వ్యవసాయ సహాయ సంచాలకులు నరసింహారెడ్డి అన్నారు. వీరపునాయునిపల్లె రైతు భరోసా కేంద్రంలో చేపడుతున్న ఈకేవైసీ కార్యక్రమాన్ని శనివారం ఆయన పరిశీలించారు. పంట సాగు చేసిన రైతులందరు మీ గ్రామంలోని రైతు భరోసా సిబ్బందిని సంప్రదించి పంటనమోదు, ఈకేవైసి చేయించుకోవాలని సూసించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్యామ్‌బాబు, వ్యవసాయ సహాయకులు రామాంజులు మరియు రైతులు పాల్గొన్నారు.

నేడు 3 కే రన్

వల్లూరు: ఆరోగ్యం, వ్యాయామం మొదలైన అంశాలలో అవగాహన పెంపొందించడానికి, గ్రామ స్థాయి నుండి క్రీడా కారుల సామర్థ్యాలను గుర్తించి ప్రోత్సహించడానికి ఈ నెల 26 నుండి ఆడుదాం – ఆంధ్ర క్రీడా సంబరాలను నిర్వహిస్తోందని ఎంపీడీవో జయశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంపై అవగాహన పెంచడంలో భాగంగా శనివారం ఉదయం 8 గంటలకు గంగాయపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆట స్థలంలో 3 కే రన్ నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి

కమలాపురం: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కొనియాడారు. మండల పరిధిలోని జంగంపల్లెలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన వీధి దీపాలను శుక్రవారం పూజ చేసి గ్రామస్తులతోనే స్విచ్ ఆన్ చేయించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి జంగంపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో నుంచి మెయిన్ రోడ్డు వరకు విద్యుద్దీకరణ, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని తన దృష్టికి తీసుకు వచ్చారన్నారు. తాను స్పందించి గ్రామంలో ముందుగా విద్యుద్దీకరణ పనులు చేపట్టామన్నారు. అవసరం ఉన్న చోట సీసీ రోడ్లు నిర్మిస్తామన్నారు. సర్పంచ్ చిన్ని మాట్లాడుతూ ఎమ్మెల్యే తన సొంత నిధులతో వీధి దీపాలు ఏర్పాటు చేయడం హర్షణీయం అన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి,



గ్రామస్తులతో వీధి దీపాలను స్విచ్ ఆన్ చేసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి

ఎన్‌సీ పుల్లారెడ్డి, పుత్తా మధు, పీవీ క్రిష్టారెడ్డి, జయ సుబ్బారెడ్డి, ఆర్‌వీఎస్‌ఆర్, లక్ష్మీ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల సందర్శన:
మండల పరిధిలోని జంగంపల్లెలోని ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై విద్యార్థులతో ఆరా తీశారు. అనంతరం ఎస్సీ కాలనీలో నిర్మాణంలో ఉన్న రామాలయాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. నిర్మాణానికి ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందిస్తానని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు.

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

సింహాద్రిపురం: సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం మండల కేంద్రానికి వస్తున్న నేపథ్యంలో శుక్రవారం జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్, పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు. హెలీ ప్యాడ్‌ను పరిశీలించి అధికారులకు పలు సూచనలిచ్చారు. అలాగే ఏఎస్పీ ప్రేరణ కుమార్ ఆధ్వర్యంలో సీఎం కాన్వాయ్ రిహార్సల్స్ నిర్వహించారు.



హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న జేసీ గణేష్‌కుమార్, తదితరులు

26 నుంచి ఆడుదాం.. ఆంధ్రా

ఎర్రగుంట్ల : యర్రగుంట్ల పట్టణంలో ఈ నెల 26 నుంచి నిర్వహిస్తున్న ఆడుదాం.. ఆంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మున్సిపల్ కమీషనర్ పి జగన్నాథ్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కమీషనర్ కార్యాలయంలో ఎంఈఓ శివప్రసాద్‌లతో కలసి సచివాలయ ఉద్యోగులు, వ్యాయామ ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం– ఆంధ్ర కార్యక్రమం కోసం ప్రతి సచివాలయ నుంచి క్రీడాకారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంఈఓ శివప్రసాద్, పీఈటీలు నాగర్జున, రాజేశ్వరీ, మాధవిలత, మున్సిపల్ ఆర్‌ఓ గంగిరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ దాశరథి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్ పి జగన్నాథ్

'ఆడుదాం ఆంధ్రా' విజయవంతం చేద్దాం

పులివెందుల టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల పీఈటీలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా ప్రారంభ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం స్థానిక గాంధీ సర్కిల్ నుంచి వెంకటేశ్వరస్వామి గుడి వరకు 3కే రన్ జరుగుతుందన్నారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

పులివెందుల టౌన్ : స్థానిక లయోలా పాల్‌టెక్నిక్(వైఎస్ఆర్ఆర్) కళాశాలలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ బ్రిట్టో, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ విజయరాజు విద్యార్థులకు క్రిస్మస్ సందేశాన్ని తెలియజేసే వివిధ కార్యక్రమాలను విద్యార్థులచే ప్రదర్శింపజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులివెందుల పారిస్ ప్రీస్ట్ ఫాదర్ ప్రకాష్ పాల్గొని విద్యార్థులకు క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. అలాగే కళాశాల కరస్పాండెంట్ ఆంథోని స్వామి విద్యార్థులకు క్రిస్మస్ ప్రాముఖ్యతను, విశిష్టతను తెలియజేశారు. అనంతరం వారు క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



క్రిస్మస్ కేక్‌ను కట్ చేస్తున్న కళాశాల కరస్పాండెంట్ ఆంథోని స్వామి, తదితరులు

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

– పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి

పులివెందుల టౌన్ : పులివెందుల మోడల్ టౌన్‌లో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని సెంట్రల్ బోలేవార్డు పనులను ఆయన దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లతో చర్చించారు.



సెంట్రల్ బోలేవార్డు పనులను పరిశీలిస్తున్న పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, తదితరులు

ఆదిలక్ష్మిగా వాసవీమాత

వేంపల్లె : పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ధనుర్మాసం మొదటి శుక్రవారం పురస్కరించుకుని వాసవీమాత ఆదిలక్ష్మీదేవి అలంకారంలో దర్శనమిచ్చారని వేంపల్లె ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు దొంతు సుబ్బారావు, పచ్చిపులుసు మురళీ కిశోర్ తెలిపారు. ఆలయంలో తెల్లవారు జామున 5గంటలకు అమ్మవారి ప్రాకారోత్సవం నిర్వహించారు. ఉత్సవ విగ్రహానికి పండ్లతో అలంకారం చేశారు.



నేడు వైకుంఠ ఏకాదశి వేడుకలు

పులివెందుల టౌన్: పట్టణంలోని శ్రీరంగనాథస్వామి ఆలయంలో శనివారం వైకుంఠ ఏకాదశి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్‌రెడ్డి, ఆలయ ఈఓ కె.వి.రమణ తెలిపారు. శనివారం ఉదయం 4గంటలకు సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, 5గంటలకు ఉత్తర ద్వార వైకుంఠ ద్వార దర్శనం, ఫల సమర్పణ, ఉభయదారులచే విష్ణు సహస్రనామ, లక్ష్మీ సహస్రనామ, కుంకుమార్చన కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఉదయం 10గంటల నుండి శ్రీదేవి, శ్రీభూదేవి సమేత శ్రీరంగనాథ స్వామి కళ్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు.

నేడు అభిషేకాలు

చక్రాయపేట: చక్రాయపేటలో వెలసిన శ్రీవేంకటేశ్వర,రాచరాయ స్వామి ఆలయాల వద్ద శనివారం వైకుంఠ ఏకాదశి మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ పాలకమండలి చైర్మన్ మోపూరి రామాంజనేయరెడ్డి, మాజీ చైర్మన్ చక్రపాణిరెడ్డి,ఓబుళరెడ్డి, సభ్యుడు రంగారెడ్డిలు తెలిపారు. ఈసందర్భంగా వేంకటేశ్వర రాచరాయ స్వాముల వారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు వివరించారు.

ఏర్పాట్లు సిద్ధం

కమలాపురం: పట్టణంలోని రైల్వే గేటు సమీపంలో వెలసిన శ్రీ రాధాకృష్ణ మందిరంతో పాటు మండలంలోని రామాపురంలో వెలసిన శ్రీ మోక్ష నారాయణస్వామి ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. భక్తులు విరివిగా పాల్గొని స్వాముల వారిని దర్శించుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

నేడు ఉత్తర ద్వార దర్శనం

వీరపునాయునిపల్లె:మండల పరిధిలోని ఉరుటూరు గ్రామంలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు శనివారం ఉత్తర ద్వార దర్శనం కల్పించనున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు ఉమామహేశ్వర శర్మ తెలిపారు. ఉదయం 4గంటలనుంచే భక్తులకు దర్శనం కల్పించనున్నామని తెలిపారు.

ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు

జమ్మలమడుగు: ముక్కోటి ఏకాదశి సందర్భంగా టీటీడీ శ్రీనారాపుర వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శనివారం ఉదయం నుంచే భక్తులు స్వామి వారి దర్శనం కోసం భారీ సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉండటంతో భక్తులకు క్యూలైన్‌లను ఏర్పాటు చేయడం తోపాటు చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు

నేడు ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు

వేంపల్లె : స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం, మెయిన్ బజార్‌లోని శ్రీవీరాంజనేయస్వామి, శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరిదేవి ఆలయాలలో శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తున్నట్లు వృషభాచలేశ్వరస్వామి గ్రూపు ఆలయాల ఈఓ శ్రీధర్, చైర్మన్ కుర్రాకుల వెంకటేష్, ఆలయ అర్చకులు రాయవరం సురేంద్ర తెలిపారు.

రైతు దేశానికి వెన్నెముక

జమ్మలమడుగు: రైతు అనేవాడు లేకపోతే దేశంలో ఆహార భద్రత కరువవుతుందని.. రైతు దేశానికి వెన్నెముక అని ఎస్‌బీఐ రీజనల్ మేనేజరు నారాయణ రావు పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా బ్యాంక్ మేనేజర్ కృష్ణా నాయక్ అధ్యక్షతన రైతులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజరు మాట్లాడుతూ రైతులకు సేవ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. రైతులు పండించిన పంటల ద్వారానే పరిశ్రమలను ఏర్పాటు అవుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం కిసాన్ క్రెడిట్ కార్డు వ్యవసాయ దారులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మునయ్య, వెంకటేశ్వరరెడ్డి,యలంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ సునీత

వేంపల్లె : మహిళల సంక్షేమాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని వేంపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ సునీత పేర్కొన్నారు. శుక్రవారం మండల వ్యాప్తంగా వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం చిన్నారులకు, బాలింతలు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించేందుకు కృషి చేస్తోందన్నారు. వీటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సూపర్‌వైజర్ నాగరత్న, మహిళా పోలీసులు వసంత దేవి, లక్ష్మీదేవి, వెల్ఫేర్ అసిస్టెంట్ స్వర్ణలత, ఏఎస్ఎం విజయ కుమారి, డ్వాక్రా మహిళలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందిస్తున్న ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ సునీత, తదితరులు

పౌష్టికాహార కిట్ల పంపిణీ

లింగాల : గర్భిణీలు, పిల్లలకు మహిళా పోలీసులు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. శుక్రవారం పార్నపల్లె గ్రామంలో మహిళా పోలీసు వరలక్ష్మి గర్భిణీలకు వైఎస్సార్ సంపూర్ణ కిట్లను పంపిణీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు లబ్ధిదారులకు పౌష్టికాహార కిట్లను అందించామని వారు తెలిపారు.

వైఎస్సార్ కిట్లు పంపిణీ

వీరపునాయునిపల్లె: మండలంలోని 49అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న వైఎస్సార్ కిట్లు, బాలామృతం, గుడ్లను శనివారం ఐసీడీయస్ సూపర్‌వైజర్‌లు జయలక్ష్మి, లక్ష్మిదేవి పంపిణీ చేశారు. అంగన్‌వాడి కార్యకర్తలు, హెల్పర్లు నిరసన చేస్తుండడంతో.. ప్రత్యామ్నాయంగా సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో బాగంగా ఐసీడీయస్ అధికారులు మహిళా సంరక్షకులు, వెల్ఫేర్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులను భాగస్వాములను చేసుకొని మండలంలోని అన్ని అంగన్‌వాడి కేంద్రాల్లో పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం

కమలాపురం: అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే వరకు పోరాడుతామని ఐఏటీయూసీ, సీఐటీయూ నాయకులు చంద్రశేఖర్, కామనూరు శ్రీనువాసులురెడ్డి తెలిపారు. అంగన్వాడీ చేస్తున్న సమ్మెలో భాగంగా 12వ రోజు శుక్రవారం స్థానిక క్రాస్ రోడ్డు వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, రూ.26 వేల వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యంగా జగనన్న పాలన

ఎమ్మెల్యే మూలె సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల :పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టరు మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం ఎర్రగుంట్ల మండలం పరిధిలోని ఇల్లూరు సర్పంచ్ వెంకటకృష్ణారెడ్డితో కలసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. తొలుత గ్రామంలోకి చేరుకున్న ఎమ్మెల్యే డాక్టరు మూలె సుధీర్‌రెడ్డి, గ్రామ నాయకులు సర్పంచ్ వెంకటక్రిష్టారెడ్డి, పార్టీ నాయకుడు ఎం దస్తగిరెడ్డిలు ఘనంగా స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సుపరిపాలన దీర్ఘకాలంగా కొనసాగాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. జెడ్పీటీసీ, పార్టీ నాయకులు దస్తగిరెడ్డితో పాటు సచివాలయ ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.



ఇల్లూరులో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టరు ఎం సుధీర్‌రెడ్డి



ఇల్లూరు గ్రామంలో క్రిస్మస్ కానుకలు అందజేసిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

కానుకలు పంపిణీ..

ఇల్లూరు గ్రామంలో క్రిస్‌మస్ పండుగ సందర్భంగా క్రీస్టమస్ సోదరులకు క్రీస్టమస్ కానులు వైఎస్సార్ సీపీ నాయకుడు ఎం దస్తగిరెడ్డి అందజేసిన కానులను ఎమ్మెల్యే డాక్టరు ఎం సుధీర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. బియ్యం ప్యాకెట్‌తో పాటు నిత్యావసర సరుకులు కలిపి సుమారు రూ.3000 విలువల గల సరుకులు అందజేశారు.

జగన్ మళ్లీ సీఎం కావాలని ప్రత్యేక ప్రార్థనలు

పులివెందుల టౌన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అయ్యి సంక్షేమ పాలన అందించాలని కోరుతూ మక్కాలో ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు మైనార్టీ నాయకులు నూరుల్లా తెలిపారు. శుక్రవారం పులివెందులలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డిలను ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి మక్కా నుంచి తెచ్చిన పవిత్రమైన జమ్‌జమ్ నీళ్లు, ఖర్జూరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, స్వర్ణకారుల సంఘం ఉపాధ్యక్షుడు నవీన్, డొనాల్డ్, కిరణ్, అహమ్మద్, నూరు, సలాం, మహబూబ్, జేసీఎస్ ఇన్‌చార్జి పార్నపల్లె కిశోర్, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



వైఎస్ మనోహర్‌రెడ్డికి ఖర్జూరాలను అందిస్తున్న మైనార్టీ నాయకులు నూరుల్లా, తదితరులు

ముస్లింల కల నెరవేర్చిన ఎంపీ

సింహాద్రిపురం : షాదీఖానా ఏర్పాటు చేసి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ముస్లింల చిరకాల స్వప్నాన్ని నిజం చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన సింహాద్రిపురంలో నూతన షాదీఖానాకు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డిల చేతులమీదుగా శ్లాబ్ పనులు ప్రారంభమయ్యాయి. షాదీఖానా పూర్తవుతుండటంతో సింహాద్రిపురం మండల సమీపాన అనంతపురం జిల్లా యల్లనూరు మండల ముస్లింలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ముస్లిం సోదరులు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు హరినాథరెడ్డి, శేఖర్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ జాఫర్, మండల కో.ఆప్షన్ మెంబర్ నజీర్, బషీర్, ఖాదర్‌వలి, మహమ్మద్, బహదూర్, బిలాల్, రుజ్వార్, గౌస్, రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.



నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

సీఎం ఆశయాలను నెరవేర్చాలి

– జేసీఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు

వేంపల్లె : ప్రతి విద్యార్థి బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరి.. ఏపీ సీఎం వైఎస్ జగన్ ఆశయాలను నెరవేర్చాలని వేంపల్లె జేసీఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు(సర్పంచ్) పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. శుక్రవారం స్థానిక జెడ్పీ బాలికల, బాలుర ఉన్నత పాఠశాల, పాములూరు ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న 400మంది పేద విద్యార్థులకు ఆయన సొంత నిధులతో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. హెచ్ఎం శివమునెమ్మ, ఇన్‌చార్జి హెచ్ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందిస్తున్న జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు

రామానుజన్ జీవితం యువతకు ఆదర్శం

వేంపల్లె : గణిత శాస్త్ర శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జీవితం యువతకు ఆదర్శమని ఇడుపులపాయ ఆర్‌కే వ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర కుమారస్వామి గుప్తా పేర్కొన్నారు. శుక్రవారం శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా క్యాంపస్‌లో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ అద్భుత మేధావి అని కొనియాడారు. పోస్టర్ ప్రజెంటేషన్, క్విజ్ పోటీలు, టాలెంట్ టెస్ట్ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్ఓడీ రుద్ర రవి, అకడమిక్ డీన్ రత్నకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్ స్కూలులో.. :

పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ ముబీనా ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్ఎఫ్ బాషా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అన్ని రంగాలలో నైపుణ్యం కలిగి మహోన్నత స్థానాన్ని దక్కించుకోవాలన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



ట్రిపుల్ ఐటీలో శ్రీనివాస రామానుజన్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ట్రిపుల్ ఐటీ డైరెక్టర్, తదితరులు

వేంపల్లె : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ యోగాంజనేయులు అధ్యక్షతన గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్ర గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సుధాకర్ మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

లింగ వివక్ష కొనసాగేందుకు వీల్లేదు

లింగ వివక్ష కొనసాగేందుకు వీల్లేదని ప్రిన్సిపల్ యోగాంజనేయులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత కన్వీనర్ నాగలక్ష్మీదేవి ఆధ్వర్యంలో లింగ వివక్ష, దాని నిర్మూలనపై ముగింపు కార్యక్రమం నిర్వహించారు. .

ఘనంగా గణితశాస్త్ర దినోత్సవం

ఎర్రగుంట్ల : డాక్టరు ఎంవీఆర్ ఆర్టీపీపీలోని డీఏవీ స్కూల్‌లో శుక్రవారం జాతీయ గణితశాస్త్ర దినోత్సవం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మ దేవర శ్రీనివాసులు తెలిపారు. ఆర్టీపీపీ సీఈ నాగరాజు శ్రీ శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి నివాలర్పించారు. విజేతలైన విద్యార్థులకు మెమెంటోలను అందజేశారు.

భారతీయ గణిత మేధావి రామానుజం

జమ్మలమడుగు: భారతీయ గణిత మేధావి రామానుజం అని రేడియన్స్ ఉన్నత పాఠశాల డైరెక్టర్ ఆర్షద్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పాఠశాలలో రామానుజం జయంతి వేడుకలతోపాటు సెమిక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం గణిత ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

